**Model questions (Satavahana period Administration )**

G.S. PAPER STUDY MATERIAL FOR CIVIL SERVICES /

TSPSC GROUP 1 & 4 /TSLPRB SUB-INSPECTOR /CONSTABLE

**Prepared by : Praturi Potayya Sarma**

# శాతవాహనుల పరిపాలన విధానం (క్రీ. పూ .271 – క్రీ. శ. 178)

**1)శాతవాహనులు పరిపాలన లో మౌర్యులకు వారసులు .వీరు ఎవరికి మార్గదర్శకులు ?**

**జవాబు : పల్లవులు**

**2)శాతవాహనుల కాలం లో రాజు గురించి ఏ భావన ఏర్పడింది ?**

**జవాబు : దైవాంశ సంభూతుడు**

**3)శాతవాహనులు సామ్రాజ్యాలను ఏ విధంగా విభజించారు ?**

**జవాబు : ఆహారాలు (రాష్ట్రాలు ) గా**

**4)గ్రామాధికారులను ఏమని పిలిచేవారు ?**

**జవాబు : గ్రామణి**

**5)పట్టణాలను ఏమని పిలిచేవారు ?**

**జవాబు :' నిగమ '**

**6)శాతవాహనుల కాలం లో ముఖ్యపట్టణాలు ఏవి ?**

**జవాబు : బారుకచ్ఛ (బ్రోచ్ ) , సోపార, కల్యాణి (కర్నాటక ), కన్హేరి , పైథాన్ (మహారాష్ట్ర ), గోవర్ధన్ , ధాన్యకటకం (ఆంధ్ర ప్రదేశ్ ) , కోటిలింగాల , ఏలేశ్వరం (తెలంగాణ )**

**7) నాసిక్ శాసనం లో ఏ యంత్రాల గురించి పేర్కొన్నారు ?**

**జవాబు : ఉదక యంత్రాలు**

**8) భూమి శిస్తు ఎంత ?**

**జవాబు : 1/6 వంతు**

**9) 'ఓద యంత్రికులు ఎవరు ?**

**జవాబు : ఉదక యంత్రాన్ని ఉపయోగించేవారు**

**10)నాసిక్ , జున్నార్ శాసనాలలో తెలిపిన వారు ఎవరెవరు ఉన్నారు ?**

**ఎ)తిలపిసక లేదా నూనె తయారు చేసే వారు ; నూనె గానుగల పని వారు**

**బి ) దమ్మికులు :ధాన్యం వర్తకులు**

సి )కొలికలు : నేత పని వారు

డి) వస కరులు : వెదురు బుట్టలు తయారు చేసేవారు

జవాబు : పై అన్నీ

11) గిల్డులు (శ్రేణులు )ఏవి నిర్వహించేవారు ?

జవాబు : బ్యాంక్ ల్లాగా కార్యకలాపాలు , లావా దేవీలు

12) టాలమి రాసిన గ్రంథం ఏది ?

జవాబు : 'ఎ గైడ్ తో జియోగ్రఫీ '

13) అమరావతి శాసనం లో ఏవి ఉన్నాయి ?

జవాబు : కెవురూరా , విజయపుర , గూడూరు , ధాన్యకటం

14) తెలంగాణా రాష్ట్రం లో ఏవి గొప్ప వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి ?

జవాబు : ధూళికట్ట , పెద్ద బంకూరు , కొండపూర్ , కోటి లింగాల

15)శాతవాహనుల కాలం లో ఏది ముఖ్య రవాణా సాధనం ?

జవాబు : ఎడ్ల బండ్లు

16)విదేశీ వ్యాపార కేంద్రాలు ఏవి ?

జవాబు : పైధాన్ , తగర , జున్నార్ , నాసిక్ లు ,

వైజయంతి (కర్నాటక ), బారుగజ (గుజరాత్ ) లేదా బ్రోచ్ పట్టణాలు పశ్చిమాన నౌక పట్టణాలుగా ఉన్నాయి

17)ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?

ఎ) బారుగజ (నేటి సూరత్ )

బి ) సోపార (కర్నాటక లోని కల్యాణి )

జవాబు : పై రెండు

18)తూర్పు తీరాన గల అంతర్గత నౌకా కేంద్రాలు ఏవి ?

ఎ) కంఠ శాల

బి ) కొండాయిరా (గూడూరు )

సి )అల్లోసిస్ మసోలియా (మచిలీపట్నం )

డి ) పైవన్ని

జవాబు : డి

19) నాణాలను వేటితో తయారు చేసేవారు ?

జవాబు : సీసం , తగరం , రాగి , వెండి

20) ఏది ఎక్కువగా ఉపయోగించిన నాణెం ?

జవాబు : కార్షపణ

21) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?

ఎ )గధికులు (సుగంధ ద్రవ్యం తయారు చేసేవారు )

బి)వధకులు (వడ్రంగులు )

సి ) కమ్మరులు (ఇనుప పరికరాలు చేసే వారు )

డి ) పైవన్నీ

జవాబు : డి

21) శాతవాహనుల సమాజం ముఖ్యం గా ఎలాంటిది ?

జవాబు : పితృస్వామ్యమైనది

23) శాతవాహన రాజులు తమ పేర్ల కు ముందు ఎవరి పేరు పెట్టుకుని ప్రసిద్ధి చెందారు ?

జవాబు : తల్లి పేరుతో [ ఉదాహరణ : గౌతమి పుత్ర శాతకర్ణి (తల్లి : గౌతమి బాల శ్రీ )] ;

వశి ష్ఠ పుత్ర శాతకర్ణి ; యజ్ఞ శ్రీ శాతకర్ణి

24) హాలుడు ఎవర్ని వివాహం చేసుకున్నాడు ?

జవాబు : లీలావతి (శ్రీ లంక రాణి )

25) ఆచార్య నాగార్జునుని నేతృత్వం లో ఏ బౌద్ధ మత శాఖ విశేష ఖ్యాతి పొందిది ?

జవాబు : మహాయాన

26) సాహిత్య సేవలో ఏ భాష ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది ?

జవాబు : ప్రాకృత భాష

27) అశోకుని ధాన్య కటక , రాజుల మందరికి , ఎర్రగుడి , భట్టి ప్రోలు శాసనాలు ఏ భాష లో ఉన్నాయి ?

జవాబు : ప్రాకృత భాష

28)బౌద్ధులు ప్రాకృత భాష ను అనుసరించారు. జైనులు ఏ భాష వాడారు ?

జవాబు : అర్ధ మాగధి , అనే ఒక రకమైన ప్రాకృత భాష

29) థెర వాదు డైన బుద్ధ ఘోషుడు (క్రీ. శ. 4 వ శతాబ్దం ) దేనిపై వ్యాఖ్యానం రాశాడు ?

జవాబు : త్రిపీఠికల పైన

ఇతని ప్రముఖ రచన 'విసుద్ధి మగ్గ ' ప్రాకృత భాషలో విరచిత మైనది

30) హాలుడు ఏది రాశాడు ?

జవాబు : గాథా సప్త శతి (700 శృంగార కథల సకలనం )

31) గుణాఢ్యుడు ‘బృహత్ కధ ‘ను దేనిలో రాశాడు ?

జవాబు : పై శాచి ప్రాకృతం  భాష లో

32)సోమ దేవుని గ్రంధం ఏది ?

జవాబు : కధా సరిత సారగం (సం స్కృతం)

దీనికి ఆధారం గుణాఢ్యుని బృహత్ కధ .

33) శర్వ వర్మ రాసిన పుస్తకం ఏది ?

జవాబు : ‘కాతంత్ర  వ్యాకరణం ‘ రాశాడు

34) కడపటి శాతవాహన రాజుల వెండి నాణాలు దేన్ని నిరూపిస్తున్నాయి ?

జవాబు : ‘దేశి ‘ అనే ఒక ప్రత్యేక భాష

35) నల్గొండ లోని ‘ఫణి గిరి ‘ఎవరి కాలం లో నిర్మించ బడ్డ అత్యంత మనోహర స్థూపం ?

జవాబు : శాతవాహనుల కాలం

36) తెలంగాణ లోని బౌద్ధ స్థూపాలన్నీ దేనికి నమూనాలు ?

జవాబు : సాంచి స్థూపానికి

37) శాతవాహన రాజుల చిత్రా కళను ఎక్కడ చూడ వచ్చును ?

జవాబు : అజంతా లోని నెంబర్ 9 , 10 గుహల్లో

38) తెలంగాణ లోని స్థూపాలలో ముఖ్య లక్షణం ఏది ?

జవాబు : ఇటుకలతో నిర్మించ బడిన స్థూపాలు